మనం
కడప | అన్నమయ్య

## ప్రొద్దుటూరులో ఇద్దరు నిందితుల అరెస్ట్

**11 లక్షల 36వేల 160 రూపాయలు స్వాధీనం**

**24 గంటల్లోనే దొంగతనం కేసును చేదించిన ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీసులు**



ప్రొద్దుటూరు జూన్ 4 మనం న్యూస్: ప్రొద్దుటూరు పట్టణం కొర్రపాడు రోడ్డులోని శ్రీనిధి ట్రేడర్స్ మిల్లు లో పనిచేస్తున్న కమ్మిగాళ్ల కిరణ్ కుమార్ దేవగుడి ఉత్తయ్యలను అరెస్టు చేసినట్లు వెల్లడించిన అడిషనల్ ఎస్పి విభూ కృష్ణ. విలేకరుల సమావేశంలో టూ టౌన్ సిఐ వంశీకృష్ణ సిబ్బంది. రైతుల వద్ద నుండి చెనక్కాయలు కొనుగోలు చేసేందుకు 12 లక్షల 30000 నగదు మిల్లులో ఉంచిన విషయం తెలుసుకొని అక్కడే పని చేస్తున్న ఇద్దరు దొంగతనానికి పాల్పడిన వైనం










# వికలాంగులకు వరం దివ్యాంగ శక్తి

తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

దివ్యాంగ శక్తి ఉచిత బస్సు పాసుల పంపిణీ


కార్యక్రమానికి హాజరైన చమర్తి జగన్ మోహన్ రాజు

దివ్యాంగులకు ఇంటి వద్దనే బస్సు పాసుల పంపిణీ...

దివ్యాంగులకు సమయంతో పాటు వ్యయ ప్రయాసలు తగ్గించాం


దివ్యాంగులతో పాటు సహాయకుడి కూడా 50% రాయితీతో ప్రయాణం చేసే అవకాశం.

నందలూరు మనం న్యూస్ జూన్ 4
ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గారు చేపట్టిన "దివ్యాంగ శక్తి" పథకం దివ్యాంగుల పాలిట వరంగా మారిందని తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారి పేర్కొన్నారు. గురువారం నాడు నందలూరు మండలం నందు పర్యటిస్తూ స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు అధికారులు మరియు పార్టీ నాయకులతో కలిసి దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులను చమర్తి జగన్ మోహన్ రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ నిస్వార్థంగా సేవ చేస్తున్న చంద్రబాబు గారు దారి చూపిస్తే దారిలోని చిన్నచిన్న గులకరాళ్ళను తొలగించి సహాయాన్ని సంపూర్ణం చేశామన్నారు. అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు/కార్యకర్తలు స్వయంగా దివ్యాంగులైె ఇండ్ల వద్దకే వెళ్లి కావలసిన పత్రాలను సేకరించారన్నారు. అదేవిధంగా నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుంచి ఆర్టీసీ అధికారులతో సమన్వయం చేసుకొని దివ్యాంగులకు పాసులను సకాలంలో అందేలా పనిచేయడం జరిగిందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు సమయంతో పాటు వ్యయ ప్రయాసలు కూడా తగ్గించామన్నారు. అంతేకాకుండా దివ్యాంగులతో పాటు ప్రయాణం చేసే సహాయకుడికి కూడా టికెట్లు 50% రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతకుముందు దివ్యాంగులు మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు దివ్యాంగులైన మాపై ప్రత్యేక చొరవ చూపి సొంత నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా ఒక్కో బస్ పాస్‌కు 100 చొప్పున చెల్లించి అందజేయడం పట్ల ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, మండల అధ్యక్షులు జంగంశెట్టి సుబ్బయ్య, మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ నిద్దుల సుబ్బరాయుడు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎద్దుల సాగర్, పలువురు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# కూటమికి అమ్మ ఆశీర్వాదం ఉండాలి



**ఎల్లమ్మను దర్శించుకున్న అతికారి కృష్ణ**

సిద్ధవటం జూన్ 4(మనం న్యూస్)
రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆశీస్సులు రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి ఉంటుందని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అతి కారి కృష్ణ తెలిపారు గడికోట గ్రామంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా ఆయన గురువారం అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా పార్లమెంటు సమన్వయకర్త అతి కారి కృష్ణ మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో రాక్షసుడు పాలన కొనసాగి గ్రామ గ్రామాన కులాల వారీగా చిచ్చు పెట్టి పబ్బం గడుపుకున్న గొడ్డలి పార్టీని రాష్ట్రంలో బిజెపి టిడిపి, జనసేన కూటమిగా ఏర్పడి రాక్షసుడు పాలనను అంతం చేశామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై పదేపదే అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు గమనిస్తున్నారని జనసేన పార్టీ లో జన సైనికులు వీర మహిళలు ఒక క్రమశిక్షణతో పార్టీ సిద్ధాంత లకు కట్టుబడి ఉన్నారని డిప్యూటీ సీఎంపై అనుచిత వ్యాఖ్యలు ఇప్పటికైనా మానుకోవాలని తెలిపారు రేణుక ఎల్లమాంబ అమ్మవారు ఆశీస్సులు రాష్ట్రంలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వానికి ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు ఈ కార్యక్రమంలో సిద్ధవటం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ప్రతినిధి దేరంగుల శ్రీకాంత్ జనసేన పార్టీ నేతలు అతి కారి చిన్న వెంకటయ్య, పసుపులేటి గంగయ్య విజయ్ వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు




# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్

**సర్వం కోల్పోయిన కుటుంబానికి జనసేన భరోసా**




పెనగలూరు(జూన్ 04),మనం న్యూస్: పెనగలూరు మండలం సింగారెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కంబాలకుంట హరిజన వాడకు చెందిన గానుగపెంట నరసయ్య కుటుంబానికి తీవ్ర నష్టం వాటిల్లింది. గురువారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన ఇంట్లోని సామగ్రి పూర్తిగా దగ్ధమై కుటుంబ సభ్యులు కట్టు బట్టలతో ఒట్టి చేతులతో మిగిలిపోయారు. ఈ విషాదకర ఘటన గురించి తెలుసుకున్న రైల్వే కోడూరు శాసన సభ్యులు అరవ శ్రీధర్ బాధిత కుటుంబా నికి అండగా నిలిచారు. కుటుంబానికి తక్షణ సహాయంగ రూ.50,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అరవ శ్రీధర్ మాట్లాడుతూ బాధిత కుటుంబం ఎదుర్కొంటున్న కష్టాలు ఎంతో బాధాకరమని, ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలవడం జనసేన పార్టీ సిద్ధాంతమని తెలిపారు. భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ కుటుంబానికి తోడుగా ఉంటామని తెలియజేశారు. అలాగే అగ్నిమాపక సిబ్బంది, రెవెన్యూ అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందించే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కోరినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా కుటుంబానికి అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర. పగలడాలా చంద్ర శేఖర్ గారు పెనగలూరు మండలం జనసేన పార్టీ సీనియర్ నాయకులు యర్రంశెట్టి హరిబాబు రాయల్‌తో పాటు జనసేన యువనాయకులు గొబ్బూరు హరి, కొడిదల సాయి, కోనేటి శివయ్య (సచిన్), గుత్తి మోహన్, కేత నరసింహా, మొలకల సాయి, గొబ్బూరు రామచంద్ర, గురుగుంట్ల సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన - అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనకు నిదర్శనం : సుగవాసి ప్రసాద్ బాబు




రాయచోటి మనం న్యూస్ జూన్ 4
రాష్ట్ర ప్రజలు 2024 జూన్ 4న ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనలో గణనీయమైన విజయాలు సాధించిందని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సమర్థ నాయకత్వంలో రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడం, మౌలిక వసతుల కల్పన, ఉపాధి అవకాశాల పెంపు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో ప్రభుత్వం విశేష ఫలితాలు సాధించిందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి దీర్ఘకాలిక ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు సాగుతుండగా, యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ అవకాశాల కల్పనలో మంత్రి శ్రీ నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. గతంలో నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను పునరుద్ధరిస్తూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు సంపూర్ణ మద్దతు అందిస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలై ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఆగస్టు 15 వరకు ఇసుక తవ్వకాలు బంద్: కడప కలెక్టర్



కడప జూన్ 4(మనం న్యూస్)
నదీ గర్భంలో ఆగస్టు 15 వరకు ఇసుక తవ్వకాలు బంద్ చేయాలని కలెక్టర్ శ్రీధర్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సస్టైనబుల్ శాండ్ మైనింగ్ మార్గదర్శకాలు ప్రకారం జూన్ 1 నుంచి ఆగస్టు 15 వరకు నదీ గర్భంలో ఇసుక త్రవ్వకాలు నిలిపివేయాలన్నారు. స్టాక్ యార్డ్ లో ఉన్న ఇసుకను మాత్రమే రవాణా చేయాలని, చర్యలు చేపట్టాలన్నారు.

# కూటమి ప్రభుత్వం క్షేత్రస్థాయిలో చేసింది నామ మాత్రపు పనులే

## వైయస్ ఆర్ సిపి మండల అధ్యక్షుడు మేకల రత్న కుమార్ యాదవ్



బ్రహ్మంగారిమఠం జూన్ 4 మనం న్యూస్: బ్రహ్మంగారిమఠం మండలం ఐదు రోడ్ల కూడలిలో కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు అనే నినాదంతో మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ సిపి పార్టీ అధిష్టాన పిలుపు మేరకు పార్టీ మండల అధ్యక్షుడు మేకల రత్నకుమార్ యాదవ్,బీసీ సెల్ అధ్యక్షులు బండి సుబ్బరాజ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మేకల రత్నకుమార్ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై పలు రకాల విమర్శల వర్షం కురిపించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఆచరణ సాధ్యం కాని మోసపూరిత హామీలను ఇచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, గడిచిన రెండేళ్ల కాలంలో క్షేత్రస్థాయిలో చేసింది నామమాత్రపు పనులే అయినప్పటికీ ఏదో అద్భుతాలు చేసేశామంటూ గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. అనంతరం పార్టీ నాయకుడు ఎత్తపు సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల వేళ వాలంటీర్లకు నెలకు 10 వేల రూపాయలు ఇస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చాక వారిని రోడ్డున పడేసి వెన్నుపోటు పొడిచారని, గత ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమాన్ని చేరవేసిన సచివాలయ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. నిత్యావసర సరుకుల ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరడంతో పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల నాయకులు దుగ్గి రెడ్డి, తిప్పన నాగార్జున నాయుడు, రాజా నాయుడు, పసుపులేటి వెంకటేష్, సోమిరెడ్డిపల్లి ప్రవీణ్ నియోజవర్గ విద్యార్థి విభాగ నాయకులు బాలకృష్ణారెడ్డి, రైతు విభాగ అద్యక్షులు నారాయణరెడ్డి, మాజీ సర్పంచులు ఆమీర్ భాష,అనంతరెడ్డి తదితర వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు.. వైఎస్సార్సీపీ నిరసన కార్యక్రమం


పుల్లంపేట జూన్ 4 మనం న్యూస్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో గురువారం పుల్లంపేటలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమంలో భాగంగా పుల్లంపేట వైఎస్సార్ విగ్రహం సర్కిల్ వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం విడుదల చేసిన మేనిఫెస్టోతో పాటు "బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ" పేరుతో ఇచ్చిన హామీ పత్రాలను ప్రదర్శించి, అనంతరం వాటిని చించి దహనం చేసి తమ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కోడూరు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. ప్రజలను మోసం చేసిన ప్రభుత్వంపై వైఎస్సార్సీపీ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముస్తాక్, జడ్పీటీసీ రాంనాథం, సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మడగలం శ్రీను, అన్నమయ్య జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు శివారెడ్డి, నళినిరెడ్డి, మురే శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మాదినేని వెంకట్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎం.రాచపల్లి గ్రామంలో వైభవంగా గంగమ్మ తల్లికి సల్ల



చిట్వేలి జూన్ 4 మనం న్యూస్ ప్రతినిధి: మండలంలోని ఎం.రాచపల్లి గ్రామంలో గురువారం ఉదయం గంగమ్మ తల్లికి వైభవంగా సల్ల నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు సాంప్రదాయ దుస్తులతో కూట్నీల సద్దన్నంతో, అలాగే పెరుగన్నంతో చిన్న దబ్బర చుట్టూ వేపాకు చుట్టి గంగమ్మ రచ్చబండ దగ్గరికి తీసుకొని వస్తారు. అనంతరం గ్రామంలోని ప్రజలు అందరూ తెచ్చిన సద్దన్నాన్ని అన్ని దబరాలలో కలుపుతారు. తదుపరి అసాదోలతో కథ నిర్వహించారు. కథ అనంతరం గ్రామంలోని భక్తులకు సద్దన్నాన్ని కలిపి పెడతారు. తదుపరి గ్రామంలో గంగమ్మ దున్నపోతును ఊరేగించి గంగమ్మ తల్లికి ఆహుతి సమర్పిస్తారు. భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో చిన్న పెద్ద తేడా లేకుండా యువత, పెద్దలు, మహిళలు, పలువురు బంధువులు, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# సిద్ధవటం కోటలో విద్యార్థుల సందడి



సిద్ధవటం, జూన్ 4(మనం న్యూస్) : పురావస్తు శాఖ పరిధిలోని కోటను విద్యార్థులు తిలకించారు మండల కేంద్రమైన సిద్ధవటం కోటను కడప నగరంలోని జెఎస్, ఓఎస్, ఆర్గ నైజేషన్, నేతాజీ సుభాష్ చంద్ర బోస్ అకాడమీకి చెందిన 67 మంది విద్యార్థులు కోటలోని, మొదటి ముఖద్వారం, మంటపాలు, పార్కు, దర్గా, రాణి స్థానపు ఘట్టం పలు పురాతనమైన శిల్పాలు తిలకించారు ఈ సందర్భంగా గురువారం ఉపాధ్యాయుడు శ్రీను మాట్లాడుతూ కోటలోని పురాతనమైన కట్టడాలు తిలకించి విద్యార్థులకు అలనాటి రాజులు పాలించిన కోట విశిష్టతపై విద్యార్థులకు తెలిపామని సిద్ధవటం మహా పుణ్యక్షేత్రమైన గ్రామమని శ్రీశైలం కు దక్షిణ ముఖ ద్వారంలో భాగంగా ఉన్న సిద్ధవటం సిద్ధులు తపస్సు చేసిన మహా పుణ్యక్షేత్రం గురించి విద్యార్థులకు తెలియజేశామని కోటలో టూరిస్టులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేసి కోటను అభివృద్ధి పథంలో నడపాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# కోరిన కోర్కెలు తీర్చే సంతాన లక్ష్మి శ్రీ ఓసూరు ఎల్లమ్మ తల్లి తిరుణాల మహోత్సవం

## మైలపల్లి పంచాయతీ పరిధిలో మూడు రోజులపాటు వైభవంగా జరగనున్న శ్రీ ఓసూరు ఎల్లమ్మ తల్లి తిరుణాల



చిట్వేలి జూన్ 4 మనం న్యూస్ ప్రతినిధి: మండల కేంద్రంలోని మైలపల్లి పంచాయతీ పరిధిలోనీ ప్రజలకు మూడు రోజులపాటు పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గ్రామ దేవత శ్రీ ఓసూరు ఎల్లమ్మ తల్లి తిరుణాల మహోత్సవం జూన్ 5 శుక్రవారం నుండి ఆదివారం వరకు ఏడు గ్రామాల ప్రజలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. పిలిచిన వెంటనే పలికే దేవత, కోరిన వెంటనే కోర్కెలు తీర్చే దేవత, సంతానం లేని వారికి సంతానం కలిగించే దేవత ఈ ఓసూరు ఎల్లమ్మ తల్లి అని భక్తుల విశ్వాసం. మైలపల్లి పంచాయతీలోని ఎం.రాచపల్లి, మైలపల్లి, గొల్లపల్లి, నడింపల్లి, బట్టువారిపల్లి, వడ్డిపల్లి, ఎం.అరుంధతివాడ ఏడు గ్రామాల ప్రజలు ఆరాధ్య దైవంగా భావిస్తున్న శ్రీ ఓసూరు ఎల్లమ్మ తిరుణాల మహోత్సవాన్ని కనులు విందుగా జరగడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు చిట్వేల్ ఎస్సై వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తుతో ఈ తిరణాల మహోత్సవాన్ని పర్యవేక్షించనున్నారు. శుక్రవారం ఉదయం 10.గంటల నుండి ఓసూరు ఎల్లమ్మ అమ్మవారి ఊరేగింపు ప్రారంభమవుతుంది. ఊరేగింపు వెంబడి రాజమండ్రి వారిచే వేషధారణ మరియు విజయవాడ వారి డబ్బులు వాయిద్యం తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలిపారు. మరుసటి రోజు శనివారం సాయంత్రం ఏడు గంటల నుండి ఆసాదుల వారిచే అమ్మవారి కథ చెప్పబడుతుందని, తదుపరి సితార ఆర్కెస్ట్రా వారిచే పాట కచ్చేరి, డాన్స్ ప్రోగ్రాం ఉంటుందని తెలిపారు. ఆదివారం రోజున ఉదయం అమ్మవారికి పొంగళ్ళు, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని, మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమం ఉంటుందని 1.30 నుండి చెక్కభజన కార్యక్రమం జరుగుతుందని సాయంత్రం నాలుగు గంటల నుండి పందారపు బండ్లు అమ్మవారి చుట్టూ ప్రదక్షణ జరుగుతుందని తెలిపారు. ఈ మూడు రోజులు పాటు మైలపల్లి పంచాయతీలోనీ ఏడు గ్రామాలలో బంధువులు, స్నేహితులు, పలువురు రాజకీయ నాయకులతో పండగ వాతావరణం పండగ వాతావరణం నెలకొంటుంది.


# చమర్తి చొరవతో పాఠశాల రహదారి సమస్య పరిష్కారం

## జగన్మోహన్ రాజు ఆదేశాలతో వేగంగా చర్యలు - గ్రామ ప్రజలు, విద్యార్థుల్లో హర్షం



ఒంటిమిట్ట, జూన్ 4(మనం న్యూస్) : రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి చమర్తి జగన్మోహన్ రాజు చొరవతో చింతరాజుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కొన్నేళ్లుగా ఉన్న రహదారి సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామ ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన జగన్మోహన్ రాజు ఆదేశాల మేరకు మండల తహసీల్దార్, ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్, సర్వే శాఖ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు సమన్వయం తో చర్యలు చేపట్టి రహదారిని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ రహదారి అందుబాటులోకి రావడంతో మాదిగపల్లి, గాండ్లపల్లి, బోటికిందపల్లి, కోమిటిపల్లి, పట్టపల్లి గ్రామాల ప్రజలకు, ముఖ్యంగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ప్రయాణ దూరం నాలుగు నుంచి ఐదు కిలోమీటర్ల మేర తగ్గింది. గతంలో సరైన రహదారి లేకపోవడంతో విద్యార్థులు, ముఖ్యంగా ఆడపిల్లలు పాఠశాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని గ్రామస్తులు తెలిపారు. ప్రస్తుతం రహదారి సమస్య పరిష్కారం కావడంతో ఆడపిల్లల రాకపోకలు సులభతర మయ్యాయని, తల్లిదండ్రుల్లోనూ భరోసా పెరిగిందని పేర్కొన్నారు. చిరకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిన చామర్తి జగన్మోహన్ రాజుకు, సహకరించిన మండల తహశీల్దార్ దామోదర రెడ్డి, సీ ఐ వెంకటేశ్వర్లు, ఎస్ ఐ శ్రీనివాసులు, సర్వే శాఖ అధికారులకు , తెలుగు దేశం నాయకులకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. రహదారి అందుబాటులోకి రావడంతో విద్యార్థుల విద్యాభ్యాసానికి అనుకూల వాతావరణం ఏర్పడిందని, గ్రామాల మధ్య రవాణా సౌకర్యాలు కూడా మెరుగుపడ్డాయని వారు సంతోషం వ్యక్తం చేశారు.

# నందలూరు ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన చమర్తి




నందలూరు జూన్ 4(మనం న్యూస్) : రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో వైద్య సహాయం అందేలా చూడాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. గురువారం నాడు నందలూరు నందు పర్యటిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా చమర్తి జగన్ మోహన్ రాజు గారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ప్రేమ పూర్వకంగా మాట్లాడి వైద్యం అందించాల న్నారు. అంతకుముందు చమర్తి రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై ఆయన రోగులతో మాట్లాడి జగన్ మోహన్ రాజు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆసుపత్రి వైద్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి పార్టీ ఆధ్వర్యంలో కూటమి పాలనపై నిరసన

ముద్దనూరు, జూన్, 04, (మనం న్యూస్):

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన హామీలను రెండు సంవత్సరాలు గడుస్తున్నా పూర్తి స్థాయిలో అమలు పరచకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పాత బస్టాండ్ ఆవరణలో నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వెన్నుపోటుకు రెండేళ్లు నినాదాల తో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీకన్వీనర్ శ్రీధర్‌రెడ్డి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

## దాదాపు రూ. 15 లక్షలు ఆస్తి నష్టం

పెనగలూరు(జూన్ 04),మనం న్యూస్: పెనగలూరు మండలం శింగారెడ్డిపల్లి పంచాయతీ కంబాలకుంట దళితవాడలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు కాలిపోయినట్లు బాధితుడు గానుగపెంట నరసయ్య కుటుంబ సభ్యులు తెలిపారు. గురువారం సాయంత్రం ఉన్నట్టుండి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇల్లు, ఇంట్లోని వస్తువులు, డబ్బులు, బంగారు మొత్తం కాలిపోయినట్లు చెప్పారు. ఫైర్ స్టేషన్ అధికారులు వచ్చి మంటలు అదుపు చేసే సమయానికి మొత్తం కాలిపో యినట్లు పేర్కొన్నారు. దాదాపు రూ. 15 లక్షల ఆస్థి నష్టం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. పెనగలూరు పోలీసు వారు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.